


కార్యక్రమంలో ప్రసంగిస్తున్న భూషణ్ పత్వర్ధన్

# 'ఔషధాల ఆవిష్కరణలో కొత్త విధానం అవసరం'

**టీనగర్, న్యూస్‌టుడే:** ఔషధాల ఆవిష్కరణలో కొత్త పద్ధతి అవసరమని యూజీసీ వైస్ ఛైర్మన్ ప్రొఫెసర్ భూషణ్ పత్వర్ధన్ పేర్కొన్నారు. డాక్టర్ ఎస్పీ త్యాగరాజన్ స్మారక ప్రసంగ కార్యక్రమం శుక్రవారం శ్రీ రామచంద్ర ఇన్‌స్టిట్యూట్ ఆఫ్ హయ్యర్ ఎడ్యుకేషన్ అండ్ రీసెర్చ్ కేంద్రం ప్రాంగణంలో జరిగింది. ముఖ్య అతిథిగా భూషణ్ పత్వర్ధన్ మాట్లాడుతూ... కొత్త ఔషధాలలో కొన్ని రోగి ఆరోగ్యంపై దుష్ప్రభావం చూపుతున్నాయని, కొన్ని విఫలం అవుతున్నాయని పేర్కొన్నారు. ఈ కారణంగా కొత్త వాటిని అందుబాటులోకి తీసుకొచ్చేటపుడు నూతన విధానాలను అనుసరించాల్సి ఉందన్నారు. ఔషధాల తయారీలో పూర్వీకులు చేపట్టిన యుక్తులను కూడా ప్రస్తుతం పాటిస్తే మేలని పేర్కొన్నారు. కార్యక్రమంలో సంస్థ ఉప కులపతి విజయరాఘవన్ తదితరులు పాల్గొన్నారు.